# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 204
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
మే 14, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




3లో..

## చిరు వ్యాపారుల జోలికి రావొద్దు

- కూల్చిన దుకాణాలను పునర్ నిర్మించాలి
- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్
- ఎంజీఎం సెంటర్ లో నిరసన

# అందాల బామలు.. అదరహో



వివరాలు2లో..



- ఓరుగల్లులో మిస్ వరల్డ్ బ్యూటీస్
- స్వాగతం పలికిన కలెక్టర్లు, సీపీ
- బతుకమ్మ ఆడిన సుందరీమణులు
- వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్ సందర్శన
- రామప్పను సందర్శించిన మరో బృందం

ఓరుగల్లులో ప్రపంచ సుందరీమణులు సందడి చేశారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి విచ్చేసిన వరల్డ్ బ్యూటీస్ బుధవారం సాయంత్రం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు చేరుకున్నారు. వీరికి హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు పి.ప్రావీణ్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇతర అధికారులు స్వాగతం పలికారు. వివిధ దేశాలకు చెందిన 34 మంది సుందరీమణుల బృందం హరిత కాకతీయ హోటల్ లోనే మహిళలతో కలిసి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ ఆడారు. అనంతరం సాంప్రదాయ దుస్తుల్లో వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్ ను సందర్శించారు. 22 మందితో కూడిన మరో బృందం రామప్పకు చేరుకోగా వారికి ములుగు కలెక్టర్ దివాకర టీఎస్, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం అందాల బామలు సాంప్రదాయ దుస్తుల్లో రామప్ప దేవాలయాన్ని సందర్శించి సందడి చేశారు. భారీ బందోబస్తు నడుమ విశ్వ సుందరుల ఓరుగల్లు పర్యటన సాఫీగా సాగింది. - వరంగల్ వాయిస్ ప్రతినిధి


8లో..

# పండుటాకుల.. పరేషాన్!

- సర్కార్ పెన్షన్లకు బ్రేక్
- జీవించి ఉన్నట్టు ఆరు మాసాల క్రితమే ధృవీకరణ
- అయినా అందని పింఛన్ డబ్బులు
- జిల్లా సబ్ ట్రెజరీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ
- ఎవరిని కదలించినా.. కన్నీటి గాథలే


8లో..

## రేపటి నుంచి సరస్వతి పుష్కరాలు

- 12 ఏళ్ల తరువాత జరుతున్న మహా పండుగ
- విస్తృత ఏర్పాట్లు చేసిన దేవాదాయ శాఖ
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్, వరంగల్ నుంచి ప్రత్యేక బస్సులు


8లో..

## ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా

- రాష్ట్రంలోనే అత్యధిక అభివృద్ధి నిధులు తీసుకువచ్చా
- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి





# అపూర్వ స్వాగతం..

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా రాష్ట్రానికి వచ్చిన ప్రపంచ సుందరీమణులు బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చేరుకోగా వారికి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా వారికి పూల మాలలు వేసి, పుష్పాలు జల్లుతూ స్వాగతం పలికారు. సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, డోలు– సన్నాయిలతో వారిని తోలుకుపోయారు. ఈ సందర్భంగా హనుమకొండలోని హరిత హోటల్ ప్రధాన ద్వారం ఎదుట బతుకమ్మ ఆడి సందడి చేశారు. బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ వారు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. తెలుగుదనం ఉట్టిపడేలా.. పట్టుచీర, పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా ముస్తాబైన అందగత్తెలు తొలువ హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు గంటకు పైగా ఇక్కడే గడిపిన ముద్దుగుమ్మలు ఫోటోలకు ఫోజులిచ్చారు. అక్కడికి విచ్చేసిన వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం వారు వరంగల్ కోటను సందర్శించారు.

## ములుగులో..

ములుగు జిల్లా రామప్ప ఆలయానికి ప్రపంచ సుందరిమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్., ఎస్పీ శబరిష, జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. గుస్సా డీ నృత్య ప్రదర్శన, ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతెన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.













# చిరు వ్యాపారుల జోలికి రావొద్దు

**➲ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** చిరు వ్యాపారుల బతుకులను ఛిద్రం చేయద్దని, చిరు వ్యాపారుల జోలికి రావొద్దని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఓరుగల్లు నగరంలోని చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలను కూల్చినందుకు నిరసనగా... ఆ పేదల పక్షాన భారత రాష్ట్ర సమితి పార్టీ బుధవారం వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అందగత్తెల కోసం చిరు వ్యాపారుల జీవితాలను ఆగం చేయొద్దని అన్నారు. చిరు వ్యాపారుల చట్టం ప్రకారం వాళ్లకి హక్కులు, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో, మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ హయాంలో ఓరుగల్లు పట్టణంలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. చిరు వ్యాపారుల సముదాయాలను ఆధునీకరించడం, వసతులను కల్పించడం జరిగిందని వివరించారు. చిరు వ్యాపారులకు రుణాలు సైతం అందించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి పెద్దల పై ప్రేమ... చిరు వ్యాపారులపై ప్రతాపం చూపుతోందని విమర్శించారు. చిరు వ్యాపారులపై కాంగ్రెస్ ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, పోలీసుల దౌర్జన్యం నశించాలని నినదించారు. చిరు వ్యాపారుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఓరుగల్లు చరిత్రను



విశ్వవ్యాప్తం చేయడానికి మేము వ్యతిరేకం కాదు కానీ అందగత్తలు ఇస్తున్నారని అమాయకుల జీవితాలను ఆగం చేయొద్దని కోరారు. పండ్ల వ్యాపారులు, చాయ డబ్బాలు, పాన్ షాపులు ఇలా చిన్నచిన్న ఉపాధి కార్మికుల జీవితాలను ఆగం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిరు వ్యాపారుల జీవితాలతో ఆడుకుంటుంది, ఆగం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. హామీల అమలు మరిచి పేదలపై దౌర్జన్యం, కూల్చివేతలు చేస్తోందన్నారు. దివ్యాంగురాలైన మహిళ స్వయం ఉపాధి పొందుతూ డబ్బా పెట్టుకుంటే దాన్ని కూడా కూల్చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు రోజుల గడివిస్తున్నాం రెండు రోజుల్లోగా కూలగొట్టిన చిరు వ్యాపారుల సముదాయాలను పునర్ నిర్మించాల్సిందేనని డిమాండ్ చేశారు. అనంతరం ఎంజీఎం కూడలిలో చిరు వ్యాపారుల కోసం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్,కార్పొరేటర్లు మరుపల్లి రవి, సిద్ధం రాజు, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, ఇమ్మడి లోహితా రాజు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, మేకల బాబు రావు, తండమల్ల వేణు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, కార్మిక సంఘాల నాయకులు రవి, ఇస్మాయిల్, మహమూద్, నాయకులు నయీమొద్దీన్, జానకీరాములు, రామ్మూర్తి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, చిరు వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ ఫలితాల్లో మెరిసిన రామానుజన్ స్కూల్ విద్యార్థులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పట్టణంలోని శ్రీ రామానుజన్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం సీబీఎస్ఈ బోర్డు ప్రకటించిన ఫలితాలలో శ్రీలక్ష్మీ ప్రియకు 500 మార్కులకు గాను 389 మార్కులు, ఆర్యన్ కు 380 మార్కులు, బిట్టు నాయక్ కు 375 మార్కులు, వర్షినికి 369 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా పాఠశాల మిగతా విద్యార్థులు 300 పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. సబ్జెక్టు వైస్ గా మార్కులు సాధించిన విద్యార్థుల్లో..






తెలుగులో 90, ఇంగ్లీషులో 86, గణితంలో 80, సైన్స్ లో 81, అలాగే సోషల్ లో 81 మార్కులు సాధించి రామానుజన్ స్కూల్ టాపర్ గా నిలిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ముచ్చరాజిరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ ముచ్చ అరుణ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా ఏఐసీసీ సభ్యులు బోద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించి, ఉన్నత స్థాయిగా ఎదగాలని ఆశీర్వదించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీఎస్ జేయూలోకి చేరికలు

**➲ జిల్లా సహాయ కార్యదర్శిగా వెంకన్న**

**వరంగల్ వాయిస్, జయశంకర్ భూపాలపల్లి :** టీయూడబ్ల్యూజే (హెచ్-143) నుంచి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎస్.యూ.జే.ఐ)లోకి చేరికల పరంపర కొనసాగుతుంది. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎస్ యూ జేఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శిగా క్యాతం వెంకటేశ్వర్లు నియమించినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు కాకతీయ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ సమక్షంలో వారికి సభ్యత్వంను, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతంగా నియమితులైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి



కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి,హక్కుల సాధనకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి రాజు, సంయుక్త కార్యదర్శి కడపాక రవి, ఆర్గనైజ్ సెక్రెటరీ బొల్లపల్లి జగన్, మీడియా ఇంచార్జి కార్ర్యాకరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా అధ్యక్షుడి నియామకం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా 12వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు బాసాని కరుణాకర్ ను, వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా 13వ డివిజన్ వీవర్స్ కాలనీకి చెందిన దాసరి రాజశేఖర్ ను మంత్రి కొండా సురేఖ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్ బుధవారం నియమించారు. చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు. తమపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన గూడూరు శ్రీనివాస్ కు, ఈ పదవి రావడానికి సహకరించిన చిప్ప వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మీ నమ్మకాన్నీ వమ్ము కానీయకుండా చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు సక్రమంగా అందేలా చూస్తూ వారికి అండదండలు అదిస్తామని హామీనిచ్చారు.

# బాటసారులకు మజ్జిగ పంపిణీ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వేసవి వేడిలో పాదచారులకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో జేసీఐ వరంగల్ కాకతీయ హనుమకొండ జిల్లాలోని వివిధ కూడళ్లలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్ ఓ సలహాదారు, పూర్వ అధ్యక్షుడు జేసీ సతీష్ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీఐ సభ్యుల స్వచ్ఛంద స్ఫూర్తిని ఆయన ప్రశంసించారు. మండుతున్న ఎండలో పౌరుల దాహాన్ని తీర్చడానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ సమాజ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 50 లీటర్ల మజ్జిగ పంపిణీ చేసినట్లు జేసీఐ జిల్లా అధ్యక్షుడు జేసీ మహేందర్ గుండం పంచుకున్నారు. ఈ చొరవ విజయవంతానికి దోహదపడిన అన్ని జేసీఐ సభ్యులు, స్వచ్ఛంద సేవకులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా అనేక ప్రభావవంతమైన కార్యక్రమాలు ప్రణాళికలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యమానికి నంద్యాల అకాడమీ డైరెక్టర్ జేసీ వంశీ కృష్ణ అయిల, ట్రెజరర్ సోమేశ్వర్, జోన్ ట్రైనర్ జెసి ఓం ప్రకాశ్, ప్రాజెక్టు చైర్మన్ జెసి దయాకర్ ఈసం, కమ్యూనిటీ డెవలప్మెంట్ డైరెక్టర్ జేసీ అరుంధతి తదితరులు హాజరయ్యారు.

# గోడ పత్రికల ఆవిష్కరణ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాంపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా రెండో మహాసభల గోడ పత్రికలను సీపీఐ కార్యవర్గ సభ్యులు మునిగేలాభిక్షపతి రాంపూర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ భూములలో నిలువ నీడలేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల కార్యదర్శి మాల శంకర్ నాయక్, రాంపూర్ గ్రామ శాఖ కార్యదర్శి మునగాల స్వామి, మంద సుమన్, బొట్టు భిక్షపతి, మునిగల ఐలయ్య, బండి వెంకన్న, గుండె నాగరాజు, గన్నారపు కుమార్, మునిగాల యాదగిరి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, మే 14, 2025

# ఉపాధి కూలీలకు వెంటనే కనీస సౌకర్యాలు కల్పించాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఏ) కూలీలకు కనీస సౌకర్యాల కల్పనపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంగళవారం ఇచ్చిన ఆదేశాలను వెంటనే క్షేత్రస్థాయిలో అమలు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి నెల మొదటి వారం నుంచే ఎండలు తీవ్రంగా పెరిగినప్పటికీ, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాల్లో తగిన వసతులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీడకోసం టెంట్లు, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్సా కిట్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘాలు పలుమార్లు కోరినా, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు.ఈ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలువురు కూలీలు ఎండ తీవ్రతను తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇప్పుడైనా ప్రభుత్వం మేల్కొని ఆదేశాలు జారీ చేయడం సహజంగానే ఆలస్యం అయిన చర్య అని విమర్శించారు. అయినప్పటికీ ఆలస్యంగా అయినా ఆదేశాలను అమలు చేస్తూ పని ప్రదేశాల్లో తక్షణమే టెంట్లు, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకుని ఉదయం 10 గంటల వరకు, అనంతరం మధ్యాహ్నం 4 గంటల తర్వాత మాత్రమే పనులు చేయించాలన్నారు. గతంలో ఉన్నట్లే సమ్మర్ అలవెన్స్ ను తిరిగి అమలు చేయాలని, కేంద్రం నిర్ణయించిన కూలీ రేటు తగినంతగా లేదని, కనీసం రోజుకి రూ.700 కూలీ ఇవ్వాలన్న డిమాండ్ చేశారు. పనులకెళ్లే క్రమంలో వడదెబ్బ, రోడ్డు ప్రమాదాలు లేదా ఇతర కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, అన్ని విధాలా ఆ కుటుంబాలను ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హనుమాన్ భక్తులకు అన్నదానం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలోని పాటిమీద ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ భక్తులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమన్ని ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, రాయపర్తి మండల బంగారం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు చందు రామ్, కొమ్ము రాజు, ఎండీ యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్ విభాగంలో కుడికాల శ్రవణ కుమారికి డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (ఆటనామస్) కంప్యూటర్ సైన్స్ విభాగంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న కుడికాల శ్రవణ కుమారికి కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి. మంజుల పర్యవేక్షణలో "ఎన్హాన్స్డ్ సెంటిమెంట్ ఎనాలిసిస్ అండ్ క్లాసిఫికేషన్ యూసింగ్ మెషిన్ లెర్నింగ్ అప్రోచెస్" పరిశోధన గ్రంథం సమర్పించిందుకు గాను కాకతీయ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ కంట్రోలర్ ప్రొఫెసర్ కట్ట రాజేందర్ డాక్టరేట్ ప్రకటిచారు. అధ్యాపకులు, తోటి పరిశోధకులు అభినందనలు తెలిపారు. కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటనామస్), హనుమకొండ ప్రిన్సిపాల్ కె. రజనీలత, అధ్యాపకులు అభినందించారు. తన పీహెచ్ డీ పరిశోధన సాధనలో ఎల్ల వేళల సహాయ సహకారం అందించిన సూపర్వైజర్ కి, అధ్యాపక బృందానికి, కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ బలోపేతానికి క్యాడర్ ఎంతో కీలకం

**◆ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పరకాల టౌన్, పరకాల, నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ ఆబ్జర్వర్ మక్సుధ్ అహ్మద్ పాల్గొని నాయకులు, కార్యకర్తలకు మార్గదర్శనం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీకి బలమైన పునాదులు కావాలంటే క్యాడర్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. క్యాడర్ ఆధారంగా ఎన్నికలే పార్టీ నిర్మాణానికి బలమైన పునాది అవుతాయని, సామాజిక సమీకరణను దృష్టిలో ఉంచుకుని సంస్థాగత నిర్మాణం జరగాలని సూచించారు. సెలెక్టెడ్–ఎలెక్టెడ్ సిస్టమ్ ద్వారా పార్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. "గెలుపు గుర్రాలకు మాత్రమే ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశమిస్తాం. క్యాడర్ బాగుంటేనే పార్టీ బలపడుతుంది. పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ దీనికి మంచి ఉదాహరణ" అని అన్నారు. కార్యకర్తల కృషితోనే గత ఎన్నికల్లో మెజారిటీ పెరిగిందని గుర్తు



చేశారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలు – సామాజిక న్యాయం, కుల నిర్మూలన – దేశానికి దిశానిర్దేశం చేశాయని తెలిపారు. పార్టీ జెండాను గెలిపించేవారే నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు అని పేర్కొన్నారు. క్రింది స్థాయిలో పని చేసినవారే భవిష్యత్ నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. "పార్టీలో గ్రూపులు పెట్టకూడదు. నిజంగా కష్టపడిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. 2017కి ముందు నుంచే పార్టీకి నిబద్ధంగా పనిచేస్తున్నవారిలోనే బ్లాక్, మండల, వార్డు, గ్రామ అధ్యక్షుల నియామకం జరుగుతుంది" అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఐకేపీ హమాలీల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలోని ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో హనుమకొండలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్వోకు అందజేశారు. తాడుకట్టు మామూలు కోసం లారీ యజమానులు కాకుండా జిల్లా అధికారులు ఒక్కో లారీకి రూ. 2,000 చెల్లించాలని, కూలీ డబ్బు రైతుల నుంచి కాకుండా ప్రభుత్వమే బస్తాకు రూ. 70 చొప్పున చెల్లించాలని, హమాలీలకు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని, గాలిదుమ్ము కారణంగా శ్వాసకోశ వ్యాధులు సోకుతున్న నేపథ్యంలో, వారికి వైద్య సౌకర్యాలు కల్పించాలి, ప్రతి రోజు నలుగు పళ్ళిపట్టీలు, ప్రమాద బీమా ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డు, నీడ, మజ్జిగ, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలి, ఐకేపీ హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి, భవన నిర్మాణ కార్మికుల తరహాలో వీరికి కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, తగిన పథకాలు అమలు చేయాలి, 50 ఏళ్లు పైబడిన హమాలీలకు నెలకు రూ. 9,000 పెన్షన్ ఇవ్వాలి, అర్హులైన హమాలీలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరు చేసి నిర్మించాలి, ప్రతి గ్రామంలో హమాలీ సంఘాల కోసం రెండు గుంటల స్థలం కేటాయించి కార్యాలయ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సంగాల మొగిలి, ఉపాధ్యక్షుడు పుల్ల అశోక్, నాయకులు కొంగటి సదానందం, బేరపాక కేశవయ్య, సాంబయ్య, ఎం. భాస్కర్, బి. నాగరాజ్, ఎం. శంకర్, కే. భద్రయ్య, ఎం. రమేష్, ఎస్. అశోక్, ఎం. రాజయ్య, మామిడి, స్వామి, రవి, జగన్, శ్రీనివాస్, కంఠాత్మకూర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా ఈర్సడ్ల

● **మండల అధ్యక్షుడిగా బాబుమియా(చిరు)లు ఎన్నిక**

**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** తెలంగాణ ఉద్యమ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన ఈర్సడ్ల సదానందం, ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామానికి చెందిన ఎండీ బాబు మియా (చిరు )లు, మండల ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరుకు చెందిన దుంక దువ్వ రాజయ్యలను నియమిస్తూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పూడిశెట్టి గణేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సదానందం బాబుమియా రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో తమకు పదవులు కేటాయించిన తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పోడిశెట్టి గణేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున





ఉద్యమకారుల హక్కుల కోసం పాటుపడతామన్నారు ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. లేనిపక్షంలో ఉద్యమానికైనా వెనుకాడేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమకారుల సంఘం నేతలు పాల్గొన్నారు.

# మానవ హక్కుల మార్గదర్శి డాక్టర్ బుర్ర రాములు

**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** మానవ హక్కుల నేత డాక్టర్ బుర్ర రాములు 14వ యాది సభ సంఘం జిల్లా జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు అధ్యక్షతన ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బుధవారం ప్రజా సంఘాల నాయకులు ఘనంగా జరిపారు.ముందుగా రాములు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బాదావత్ రాజు తదితరులు మాట్లాడారు. బుర్ర రాములు విద్యార్థి దశ నుంచే సామాజిక అవగాహనతో ప్రగతిశీల ఉద్యమాలను నిర్మించారని వారు అన్నారు. వివిధ వర్గాల ప్రజలు ప్రజల హక్కులు ప్రభుత్వాలు పెత్తందారులు భూస్వాములు హరించే సమయంలో అండగా ఉండి పోరాడారని వారు తెలిపారు. 1980 నుంచి రెండు దశాబ్దాల చీకటి కాలంలో నాటి ప్రభుత్వాలు పౌర ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తుంటే అమరులు



డాక్టర్ బాలగోపాల్ నర్రా ప్రభాకర్ రెడ్డిలతో కలిసి పీడిత ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. నేడు దేశ ప్రజలు హిందూ ఫాసిస్టు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారని అంటూ దళిత మైనారిటీ జాతుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలలో డాక్టర్ బుర్ర రాములును స్ఫూర్తిగా తీసుకొని పనిచేయడమే ఆయనకు మనం అందించగల నివాళి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు పాలకుర్తి సత్యనారాయణ, సాదు రాజేష్, శ్రీనివాస్, యాదగిరి, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్, అడ్వకేట్ తీగల జీవన్, మై దం సంజీవ, బి.ఐలయ్య, మైదంపాని హరిబాబులతో పాటు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుర్ర రాములు ఆశయాలను కొనసాగిద్దాం

- **బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తీగల జీవన్**



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యూ), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బుర్ర రాములు సార్ 14వ యాది సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి ఘనంగా పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తీగల జీవన్ మాట్లాడుతూ బుర్ర రాములు తన జీవితాన్ని మానవ, పౌర హక్కుల కోసం త్యాగం చేశాడని గుర్తు చేశారు. తను బ్రతికున్నంత కాలం ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి ప్రజలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులు పొందేలా పోరాటం చేశారన్నారు. అలాంటి బుర్ర రాములు నేడు మన మధ్య లేకపోవడం పౌరహక్కులకు పెద్ద లోటుగా ఆయన తెలిపారు. టీపీటీఎఫ్ నాయకులు బైరి స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాములు పాత్ర చాలా కీలకమైనదని, రాములు బ్రతుకున్నంత కాలం తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యపరచాడు అని గుర్తు చేశారు. ప్రజాస్వామిక తెలంగాణ బుర్ర రాములు ఆశయంగా ఆయన గుర్తుచేస్తూ ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాటం చేయడం ఆయనకు మనం ఇచ్చే నివాళిగా తెలిపారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అప్పారావు మాట్లాడుతూ బుర్ర రాములు ఆశయాలను ఈ తరం విద్యార్థులు కొనసాగించాలని, విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆదివాసుల పైన జరుగుతున్న దాడులను తక్షణం ప్రభుత్వం ఆపి శాంతి చర్చలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరాడు. నేటితరం విద్యార్థులు బుర్ర రాములు స్ఫూర్తితో ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను, మానవీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్, కేయూ పరిశోధక విద్యార్థి మాదాసి రమేష్, జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, జిల్లా నాయకులు ముషారఫ్, గణేష్, నాని, శంకర్, శేఖర్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ అన్వర్ హుస్సేన్ కుమార్తె మొహమ్మద్ నహీయా ఫిర్దోస్ కంటి సమస్యతో బాధపడుతున్న క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో బాధిత కుటుంబానికి రూ. 7,00,000/-ల (ఏడు లక్షల ఎల్ఓసీ ) కాపీని అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసన సభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాయినికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.

# మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

**ముందస్తు అరెస్టులను ఖండించండి**




**వరంగల్ వాయిస్, జనగామ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పందిళ్ళ కళ్యాణి డిమాండ్ చేశారు .అందాల పోటీలను అడ్డుకుంటారని ఈనెల 14న అందాల పోటీలలో పాల్గొనే యువతులు వరంగల్ వెళుతున్న సందర్భంగా ముందస్తుగా ఐద్వా జిల్లా నాయకత్వాన్ని అరెస్టు చేశారు. జనగామ జనగామ జిల్లా ఉపాధ్యక్షురాలు పందిళ్ల కళ్యాణిని జనగామ పోలీసులు అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులను జనగామ జిల్లా కమిటీ ఖండించింది. అక్రమ అరెస్టులను చేయడం ద్వారా ఆ ఉద్యమాలను పోరాటాలను ఆపలేరని, ఆ అభిప్రాయాలను నిరసనలు తెలిపే హక్కు ప్రతి పౌరులందరికీ ఉన్నదని, మిస్ వరల్డ్ పోటీ వల్ల భారతదేశానికి గానీ, తెలంగాణ రాష్ట్రానికి గాని వచ్చేది ఏమీ లేదని, ఆర్థిక అభివృద్ధి జరగదని, రాష్ట్రం అప్పుల పాలవుతుంది తప్ప ప్రజలకు ఏమి ఉపయోగం లేదన్నారు. ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని ఈ అందాల పోటీలను రద్దు చేయాలని, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా పక్కన పెట్టి అందాల పోటీలకు కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా చేస్తున్నారని అన్నారు. మహిళల ఆత్మ గౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నూతన శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే రేవూరి



**దామెర మండలం, ఊరుగొండ :** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నూతన సుదర్శన చక్ర సహిత శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ మహోత్సవాల్లో బుధవారం పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రేవూరిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతించి, ప్రత్యేక ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం జరుగుతున్న యాగశాల పూజలు, హోమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సాంప్రదాయాల రక్షణ, ఆలయాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ఆలయాలు మన సంస్కృతికి మూలస్తంభాలు. ఇవి భవిష్యత్ తరాలకు పరిచయం కావాల్సిన వారసత్వం" అని పేర్కొన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి సహాయం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో 63వ సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. చిన్న వయస్సులో భర్తను కోల్పోయి, పిల్లల పోషణ, వారి విద్య అవసరాలను తీర్చడంలో ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న హనుమకొండ హంటర్ రోడ్డు, విద్యుత్ నగర్ ప్రాంతానికి చెందిన చేలిక సు నీతకు, రెండు నెలల పాటు సరిపడే బియ్యం, నిత్యావసర సరుకులు సమితి తరఫున అందించబడ్డాయి. ఈ సేవా కార్యక్రమంలో సమితి వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నాగేశ్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సభ్యులు నోముల మహేష్ బాబు, పడకంటి రామ్ చందర్, మాలోత్ రవి, సత్తు శ్రీకాంత్, గందమళ్ల సాయి కుమార్, బదుగు రాము, వైద్య నాగరాజు, మేకల శశికాంత్ గార్లు పాల్గొన్నారు.

# బాధిత కల్లు గీత కార్మికుడికి పరామర్శ



**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ జిల్లా లింగాల గణపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు దూసరి లక్ష్మీనారాయణ రోజు వారి వృత్తిలో భాగంగా రాఘవరెడ్డి బావి దగ్గర ఈ నెల9న సాయంత్రం 5 గంటలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకు జారి కింద పడ్డాడు. తోటి గీత కార్మికులు ,కుటుంబ సభ్యులు కలిసి జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే చికిత్స పొందుతున్న దుసరి లక్ష్మీనారాయణను బుధవారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. తలకు 12 కుట్లు పడ్డాయి ,వెన్నుపూస మూడు తాళ్ల విరిగింది. చేతులకు, మోకాళ్లకు బలమైన గాయాలు తగిలినందున వీరిని వరంగల్ ఎంజీఎంకు తీసుకువెళ్లాలని డాక్టర్ సూచించారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ దూసరి లక్ష్మీనారాయణకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలని, తాడి కార్పొరేషన్ నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారితో పాటు జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు బసవగాని మహేందర్, కుటి గంటి రమేష్, మండల నాయకులు బాల్నే కార్తీక్, టీసీఎస్ అధ్యక్షులు చాగంటి మహేష్, కుటుంబ సభ్యులు దూసరి లక్ష్మి పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

- **డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు**



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** బీజేపీ నియోజకవర్గ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీజేపీ పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని నీరుకుల్ల గ్రామానికి చెందిన కంబోజు స్వామి, చిమ్మని సౌందర్య, పెంచికల్ పేట గ్రామానికి చెందిన కొలగాని రాకేష్( చింటు ), పెద్దాపూర్ గ్రామానికి చెందిన కక్కెర్ల లింగయ్య,సోలేంక హరినాథ్ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు, పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని, వారికి ఏ సహాయం కావలసి వచ్చిన నాకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల వెంట బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, మాజీ అధ్యక్షులు ఇరసడ్ల సదానందం, బలవంతుల రాజు, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, మండల సీనియర్ నాయకులు బయ్య పైడి, నాయిని అమరేశ్వర రావు, బొల్లపల్లి రాజు గౌడ్, భూత అధ్యక్షులు గుండెబోయిన అజయ్, అల్లి మహేందర్, ఇలసారపు రత్నాకర్, కొలగాని సుధాకర్, బొల్లికొండ వెంకటేశ్వర్లు, మంగ మల్లికార్జున్, బత్తిని వీరస్వామి, లకిడే నాగరాజు, వేముల సురేష్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ముద్దం గోపాల్, వజ్ర రవికుమార్, కొలగాని రాజు, పెద్ది వెంకన్న, కొలగాని రాజేందర్, చిమ్మని రమేష్, చిమ్మని అనిల్, నాకది యుగంధర్, చెంచు రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని పాత ముద్దుపురం గ్రామానికి చెందిన జన్ను యాకమ్మ ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బండారి సత్యం, నాయకులు పోలేపల్లి భిక్షపతి, శంకేసి రంజిత్ పాల్గొన్నారు.

# ఏఎన్ఎంల ఫలితాలు ఎప్పుడో?

## రిజల్ట్స్ కోసం ఎదురుచూపులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు కోసం గత ప్రభుత్వం నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 డిసెంబర్ 2024 న అర్హత పరీక్ష నిర్వహించింది.. తెలంగాణలో రాష్ట్ర ఏఎన్ఎంలు డిసెంబర్ 29న పరీక్షలు రాశారు. ఫలితాలు రాక ఈరోజు.. రేపు..వస్తాయో ఫలితాలని వేయికళ్లతో ఆరోగ్య కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. ఫలితాలు వస్తే ఉద్యోగాలు వస్తాయని గంపెడు ఆశతో ఎదురుచూస్తున్న ప్రభుత్వం మాత్రం ఫలితాలను ఇంతవరకు విడుదల చేయలేదు. ఫలితాలు వస్తే 1931 మందికి పైగా మల్టీ పర్పస్ హెల్త్ (ఫిమేల్) అసిస్టెంట్ ప్రభుత్వ ఉద్యోగులు వస్తాయనే ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం 1931 పోస్టులను నోటిఫికేషన్ విడుదల చేసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం పోస్టర్ను పెంచినట్లయితే చాలా మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కానీ ఫలితాలు ఇంతవరకు రాలేదు. ఈ నెల19న ఫలితాలు వస్తాయని ఆ నోట ఈ నోట వస్తున్న వార్తలు కరెక్టేనా?.. ప్రభుత్వం ఈనెల అనగా మే 19 ,2025 ఏఎన్ఎం పరీక్ష ఫలితాలు విడుదల చేస్తుందా?. అనే వార్తలు వాస్తవమేనా?.. ఏది ఏమైనాప్పటికీ ఫలితాలు వస్తే ప్రభుత్వం ఉద్యోగం వస్తుందని ఎదురుచూస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు ప్రభుత్వం వెంటనే ఆరోగ్య కార్యకర్తల ఫలితాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని పరీక్ష రాసిన అభ్యర్థులు కోరుతున్నారు.

# అరెస్టులను ఖండించిన బీజేపీ నేతలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరుగుతున్న అందాల పోటీల్లో పాల్గొనడానికి రామప్ప, లక్నవరం ప్రాంతాలకు వస్తున్న యువతులను అడ్డుకుంటున్నారన్న నెపంతో, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకులను పోలీసులు నిర్బంధించిన విషయం తీవ్రంగా ఖండించబడుతోంది. తెలంగాణ రాష్ట్రం అప్పుల బారిన పడుతూ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో, ఈ పోటీల కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమా ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంలో, ఆత్మకూరు మండలానికి చెందిన మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలతను అరెస్టు చేయడాన్ని బీజేపీ నేతలు మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం తీవ్రంగా ఖండించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ వాయిస్, మామునూర్ :** హెచ్ ఆర్ఎస్ గార్డెన్స్ లో కాంగ్రెస్ నాయకులు దశరథం బంధువులు అమరావాదీ అక్షిత–అభిచందన్ రెడ్డి వివాహ మహోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే, చింతగట్టు కేఎల్ఎన్ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో హాసన్ పర్తి మల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రవికుమార్ కుమార్తె సంజన – అరుణ్ ల వివాహ మహోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల రుణం, కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను

◆ కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా
◆ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలంలోని ఆగ్రహంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలోని జీఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో ఆత్మకూరు, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ మక్సూధ అహ్మద్ హాజరై, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “ప్రజల రుణం, కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను. పార్టీ కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడతానన్నారు. రాబోయే కమిటీలు కృషిచేసే నాయకులను ప్రోత్సహించాలనీ, “కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు” అని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని, ప్రజలకు మరియు కార్యకర్తలకు సేవ చేసే నాయకులను ఎంపిక చేయాలని సూచించారు. పార్టీ పదవులు అయినా, ప్రజా ప్రతినిధి పదవులు అయినా, అవి బాధ్యతగా భావించి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించరాదని, నిజంగా కష్టపడిన వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందని హామీ ఇచ్చారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా విశ్వాసంతో ఉన్న



కార్యకర్తలకు బ్లాక్, మండల, వార్డు, గ్రామ అధ్యక్ష పదవులను ఇచ్చే ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జడ్పీటీసీ కక్కర్ల రాధిక రాజు, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, కంచ రవికుమార్, ఉడుత సంగీత మహేందర్, పరకాల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పనికిరాల వాసు, నాయకులు బరుపట్ల కిరీటి, ఏరుకొండ రవీందర్ గౌడ్, తనుగుల సందీప్, ఖాజా, బోర్గం స్వామి, మిగతా గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మిస్ వరల్డ్ అందగత్తెల సందర్శనపై నిరసన





**వరంగల్ వాయిస్, హనుమకొండ:** వరంగల్ నగరంలోని ప్రసిద్ధి గాంచిన వెయ్యి స్తంభాల దేవాలయాన్ని ప్రపంచ సుందరీమణులు సందర్శించడాన్ని ఖండిస్తూ బుధవారం భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “వరంగల్ ఓ ప్రాచీన నగరం, ఇది తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి పవిత్ర స్థలానికి మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న మహిళలు, తమ ధారణలకు విరుద్ధంగా ఉండే దుస్తులతో రావడం తెలుగు సంస్కృతి మీద అపహాస్యంగా ఉంది,” అని అభిప్రాయపడ్డారు. అయితే, ఈ నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని, పాల్గొన్న మహిళా నేతలను అరెస్టు చేసి హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నేదునూరి జ్యోతి మాట్లాడుతూ, “ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు. ఇది మహిళల స్వేచ్ఛను తగ్గించాలనే ఉద్దేశంతో కాదు. కానీ సంస్కృతికి పరిరక్షణ అవసరం. ఈ తరహా పోటీలకు మూడు స్థాయిల భద్రత కల్పించడాన్ని ప్రశ్నించాలి,” అని పేర్కొన్నారు. నిరసనలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదాలక్ష్మి, సభ్యులు అనిత, కళ, మంచాల రమ, జయంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అలుగునూర్ సీఓఈని బాలురకే కేటాయించాలి

◆ జిల్లా కలెక్టర్ కు టీజీపీఏ రాష్ట్ర కమిటీ వినతి



**వరంగల్ వాయిస్, కరీంనగర్ :** తిమ్మాపూర్ మండలం అలుగునూరులో 2007లో స్థాపితమైన బాల, బాలికల ఉమ్మడి గురుకుల పాఠశాల, కళాశాల (COE) గత కొన్ని సంవత్సరాలుగా విశిష్ట ఫలితాలు సాధిస్తోంది. తాజాగా బాలురు, బాలికలకు వేర్వేరు క్యాంపసులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కార్యాచరణ చేపడుతున్న నేపథ్యంలో, ఉత్తర జోన్‌లో బాలుర కోసం ప్రత్యేక సీఓఈ (Centre of Excellence) అందుబాటులో లేకుండా పోతుందని టీజీపీఏ రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం ఉన్న ఉమ్మడి సీఓఈని బాలురకు కేటాయించాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సమస్యను వివరించగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే, బాలురను వేరే ప్రాంతాలకు బదిలీ చేయకుండా, వారిని ప్రస్తుత క్యాంపస్‌లోనే ఉంచి, చింతకుంటలోని బాలికల గురుకులాన్ని సీఓఈగా మలచేలా చర్యలు తీసుకోవాలని కూడా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ (ప్రభు), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ దార మధు, రాష్ట్ర విజ్డమ్ ఫండ్ వింగ్ కన్వీనర్ కన్నూరి శ్రీశైలం, సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ నగునూరి చందు, తల్లిదండ్రుల ప్రతినిధులు కాశిపేట శ్రీకాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# కేన్స్ 2025లో
## ఊర్వశి రౌతేలా క్యాట్‌వాక్

78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రతీసారి లాగే, ఈసారి కూడా బాలీవుడ్ బ్యూటీ, డాకు మహారాజ్ ఫేమ్ ఊర్వశి రౌతేలా రెడ్ కార్పెట్‌పై తనదైన స్టైల్‌లో మెరిసింది. బోల్డ్ ఫ్యాషన్ ఛాయిస్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ ముద్దుగుమ్మ, ఈసారి రంగురంగుల డ్రెస్సులో, మిలమిల మెరిసే చిలుక ఆకారంలో ఉన్న క్లచ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కొందరు ఆమె లుక్‌కి ఫిదా అయితే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో సరదాగా ట్రోల్స్ వేస్తూ రచ్చ చేశారు. దీంతో మిక్స్‌డ్ రెస్పాన్సెస్ వచ్చాయి. ఊర్వశి రంగురంగుల ఫిష్‌టైల్ గౌనులో దర్శనమిచ్చింది. ఈ స్ట్రాప్‌లెస్ డ్రెస్సులో రెడ్, బ్లూ, యెల్లో కలర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీనికి తోడు పొడవాటి ట్రైల్ (పొడవాటి తోక లాంటిది) ఈ ముద్దుగుమ్మ లుక్‌కి మరింత డ్రామాటిక్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా మ్యాచింగ్ కిరీటం, పెద్ద చెవిపోగులు, బోల్డ్ ఐ మేకప్‌తో అదరగొట్టింది. ఈ మొత్తం గెటప్, కేన్స్‌లో ఈ ఐటమ్ బాంబ్ ''ఔట్ –ఆఫ్–ది–బాక్స్'' స్టైల్‌ని కళ్లకు కట్టింది. కానీ, అందరి కళ్లూ ఆమె చేతిలో ఉన్న స్పెషల్ యాక్సెసరీ మీదే పడ్డాయి. అదే చిలుక ఆకారంలో క్రిస్టల్స్‌తో పొదిగిన క్లచ్ ఈ క్లచ్‌ను ప్రముఖ లగ్జరీ డిజైనర్ జుడిత్ లీబర్ తయారుచేశారు. దీని ఖరీదు సుమారు 5,495 డాలర్లు (అంటే మన కరెన్సీలో దాదాపు రూ.4,68,000). చిలుక ఆకారంలో, మొత్తం క్రిస్టల్స్‌తో తళతళలాడుతున్న ఈ బ్యాగ్ క్షణాల్లో అందరి దృష్టినీ లాగేసింది. ఊర్వశి కూడా ఫొటోగ్రాఫర్లకు పోజులిస్తూ ఆ విచిత్రమైన క్లచ్‌కి ముద్దు పెడుతూ రెడ్ కార్పెట్ మీద మరింత హడావిడి చేసింది. ప్రముఖ ఫ్యాషన్ వాచ్‌డాగ్ 'డైట్ సబ్యా' ఈ లగ్జరీ యాక్సెసరీ గురించి పోస్ట్ చేసి, దాని ధరను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఊర్వశి తన కేన్స్ ఎంట్రీ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే, కామెంట్ల వర్షం కురిసింది. ఆ వీడియోలో ఆమె లగ్జరీ కారు దిగి, తన ప్యారట్ క్లచ్‌ను గర్వంగా పట్టుకుని రెడ్ కార్పెట్ వైపు నడుస్తూ కనిపించింది. ఫ్యాన్స్ ఈ భామ బోల్డ్ లుక్‌ని మెచ్చుకుంటే, నెటిజన్లు మాత్రం సెటైర్లతో ఒక ఆట ఆడుకున్నారు. ''తెల్లవారుజామున 3 గంటలకు పోస్ట్ చేసిన మొదటి భారతీయ నటి'' అని ఒకరు, ''విదేశంలో కారు దిగిన మొదటి భారతీయ మహిళ'' అని మరొకరు చమత్కరించారు. ఈ వాల్తేరు వీరయ్య నటి గతంలో చాలాసార్లు కేన్స్ ఫెస్టివల్‌కి హాజరైంది. ప్రతీసారి ఆమె వేసుకునే డ్రెస్సులు, ఎంచుకునే ఫ్యాషన్ చర్చనీయాంశంగా మారుతాయి. పొగడ్తలు వచ్చినా, ట్రోల్స్ వచ్చినా... ఈ స్కందా నటి మాత్రం ట్రెండిరగ్‌లో ఉండటం ఖాయం.

# క్రికెటర్ తో ప్రేమలో తమన్నా!!

తమన్నా గురించి సౌత్ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక పేరు సంపాదించుకుంది. ఈ క్రమంలో గతంలో ఈ హీరోయిన్ గురించి వైరల్ అయిన ఒక వార్త ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సౌత్ ఇండియాలో అన్ని భాషల్లో నటించింది హీరోయిన్ తమన్నా. ఇక సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా తనకంటూ మంచి పేరు సంపాదించుకుంది. ముఖ్యంగా తమిళ, తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది ఈ హీరోయిన్. ప్రస్తుతం సినిమాలతోనే కాకుండా డిజిటల్ శ్రీను ఏరియాలో కూడా వెబ్ సిరీస్ తో తన హవా కొనసాగిస్తుంది ఇక తమన్నా గత కొద్దిరోజులు నుంచి విజయవర్మతో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తమ ప్రేమని అధికారికంగా వెల్లడిరచడమే కాకుండా ఎన్నో ఈవెంట్స్ లో కలిసి కనిపించి మీడియా ముందర హల్చల్ చేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ కొద్దిరోజుల నుంచి మాత్రం వీరిద్దరూ బ్రేకప్ అయ్యారు అనే వార్త తెగ వైరల్ అవుతుంది. అయితే తమన్నా గురించి రూమర్స్ కొట్టేమీ కాదు. గతంలో కూడా ఒక పెద్ద రూమర్ తెగ వైరల్ అయింది. అదేమిటి అంటే స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. తమన్నా అప్పట్లో ప్రేమించుకున్నారు అని తెగ వినిపించింది. అయితే వీరిద్దరూ కూడా ఈ విషయం గురించి ఎప్పుడూ అధికారికంగా వెల్లదించలేదు. ఇక ఆ తరువాత కొన్ని విభేదాలు వల్ల విరిపోయారని అప్పుడే విరాట్ కోహ్లీ అనుష్క శర్మతో ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నారు అన్న వార్తలు వచ్చాయి.. టిల్లో నిజం ఎంతుందో తెలియదు కానీ ఈ మధ్య విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండిరగ్ అవుతున్న సమయంలో.. ఈ రూమర్ కూడా మరోసారి వినిపిస్తోంది.



# ఓటీటీలోకి హిట్ 3..



హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. విడుదలైన తొలి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్‌తో దూసుకెళ్తున్న ఈ మూవీ, బాక్సాఫీస్ వద్ద 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. కొంతమంది విమర్శకులు సినిమాలో రక్తపాతం, హింస అధికంగా ఉన్నట్లు వ్యాఖ్యానించినప్పటికీ, నాని క్రేజ్ వల్ల ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్నారు. ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది. ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్–3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్–3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

# ఓజీ నుంచి క్రేజీ అప్‌డేట్..!

పవన్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న సినిమా ఓజీ. రాజకీయాల్లో బిజీగా మారిన తర్వాత పవన్ వెండి తెరపై పెద్దగా కనిపించలేదు. అయితే ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను శరవేగంగా పూర్తి చేసే పనిలో పడ్డారు పవన్. ప్రస్తుతం పవన్ నటిస్తున్న చిత్రాల్లో ఓజీ ఒకటి. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీలుక్ ఇప్పటికే చిత్రంపై భారీగా అంచనాలను పెంచేసిన విషయం తెలిసిందే. ఆ తరవాత విడుదలైన గ్లింప్స్ వీడియోతో టాలీవుడ్‌ను మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. నిజానికి ఈ సినిమాను గతేడాది విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే పవన్ రాజకీయాల్లో బిజీగా మారడంతో సినిమా విడుదల వాయిదా పడిరది. ఇటీవల కొన్ని వారాలుగా షూటింగ్ నిలిచిపోయిన ఈ చిత్రం తిరిగి సెట్స్ పైకి వచ్చేసింది. కెమెరా టీమ్‌లోని ఒక సభ్యుడు ట్విట్టర్ ద్వారా ''ఈ రోజు % షూటింగ్ తిరిగి మొదలైంది'' అంటూ ఓ ట్వీట్ చేయగా, అదే ట్వీట్‌ను %ణపప% ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా రీట్వీట్ చేస్తూ ''మళ్లీ మొదలైంది.. ఈసారి మోగిపోద్ది'' అంటూ పవన్ ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం రేపింది. దీంతో 'చ%ూGఅందీaషస%' అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. గతంలో 'పంజా' సినిమాలో కొద్దిగా గ్యాంగ్‌స్టర్ షేడ్స్ ఉన్న పాత్ర చేసిన పవన్, ఈసారి పూర్తి స్థాయి బ్రూటల్ గ్యాంగ్‌స్టర్‌గా తెరపై సందడి చేయనున్నారు. అంతే కాదు, ఈ చిత్రంలో పవన్ మూడు విభిన్న పాత్రలతో కనిపించబోతున్నట్లు సమాచారం.



వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, మే 14, 2025

# రేపటి నుంచి సరస్వతి పుష్కరాలు

- 12 ఏళ్ల తరువాత జరుగుతున్న మహా పండుగ
- విస్తృత ఏర్పాట్లు చేసిన దేవాదాయ శాఖ
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్, వరంగల్ నుంచి ప్రత్యేక బస్సులు



**వరంగల్ వాయిస్ మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో 15వ తేదీ నుంచి 26వరకు 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా సరస్వతి పుష్కరాలు నిర్వహించేందుకు దేవాదాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. ప్రధానంగా కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని భక్తులు నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ సౌకర్యాలు చేపట్టింది. పుష్కరాలకు వచ్చే భక్తులు పుణ్యస్నానాలు చేసిన తర్వాత హోమం నిర్వహిస్తారు. అమ్మవారికి ప్రత్యే పూజలు చేస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని భక్తులు విశ్వసిస్తారు.

### భారీ బందోబస్తు..

దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కావడంతో దీనికి అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. మొత్తం మూడు షిఫ్టుల్లో సుమారు 3,500 మంది పోలీసులు విధులు నిర్వహించనున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

### ముఖ్యమంత్రి హాజరు..

తొలిరోజు మే 15వ తేదీ గురువారం ఉదయం 5.44 గంటలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామిజీ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం చేరుకుంటారు. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వర, ముక్తేశ్వర స్వామిని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించనున్నారు.

### ప్రత్యేక బస్సులు..

సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోసం ప్రత్యేక బస్సులు పంపేలా టీఎస్ ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్‌ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక బస్సులు భక్తుల సేవలో తరించనున్నట్లు ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి.

### ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ సందర్శన..

సరస్వతీ పుష్కరాలకు విచ్చేయనున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం, ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని, పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో పాల్గొంటారని తెలిపారు. మన రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశాలున్నాయని వెల్లడించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు



# పండుటాకుల.. పరేషాన్!

- సర్కార్ పెన్షన్లకు బ్రేక్
- జీవించి ఉన్నట్టు ఆరు మాసాల క్రితమే ధృవీకరణ
- అయినా అందని పింఛన్ డబ్బులు
- జిల్లా సబ్ ట్రెజరీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ
- ఎవరిని కదలించినా.. కన్నీటి గాథలే

**వరంగల్ వాయిస్, వరంగల్ :** దశాబ్దాల తరబడి సర్కార్ నౌకర్లు చేసి.. వయసు మీరడంతో పదవీ విరమణ చేసిన తమకు ఇలాంటి కష్టాలేమిటీ.. అన్న ఆందోళన ప్రతీ ఒక్కరిలో అక్కడ కనిపించింది. మే నెల ఒకటిన రావలసిన పెన్షన్లు నిలిచిపోవడంతో ఆ పండుటాకులను ఒక్క సారిగా వణికిపోయారు. ప్రతినెలా ఠంచనుగా వచ్చే పెన్షన్లు ఎందుకు రాలేదో తెలియక తల్లడిల్లిపోయారు. ఇదేమిటని.. గత పది రోజులుగా ఇటు మీసేవ.. అటు బ్యాంకు శాఖల చుట్టూ ఎండల్లోనే తిరుగుతున్నా సమాధానం దొరకలే సరికదా.. బ్యాంకులో బ్యాలెన్స్ లేదన్న చిత్కారాలను చవి చూడాల్సి వస్తోంది. బతికే ఉన్నామంటూ ఆరు నెలల క్రితమే ధృవీకరించినా సర్కార్ పెన్షన్లకు బ్రేక్ వేయడంతో ఆందోళన వ్యక్తమవుతోంది.

### క్యూ కట్టిన పెన్షనర్లు..

పింఛన్లు రాకపోవడంతో సబ్ ట్రెజరీ కార్యాలయానికి సర్కార్ పెన్షన్ దారులు క్యూ కట్టారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని ఫస్ట్ ఫ్లోర్ లోని ట్రెజరీ అధికారులను ప్రసన్నం చేసుకునేందుకు బారులు తీరారు. నవంబర్ నెలాఖరులోగా జీవించి ఉన్నట్టు ధృవీకరించిన అధికారిక ధృవీకరణ పత్రాలతో ట్రెజరీ అధికారులను వేడుకున్నా ఫలితం లేకుండా పోయింది. మళ్ళీ బతికి ఉన్నట్లు ధృవీకరించిన పత్రాలు సమర్పించమంటూ అధికార్లు హుకుం జారీ చేశారు.

### అదికూడా...

ఈ రెండు, మూడు రోజుల్లో సమర్పిస్తే... నెలాఖరు వరకు వారి పెన్షన్లు విడుదల చేసేలా చూస్తామన్న ఉచిత సలహా ఇవ్వడం పండుటాకులను కళ్ళనీళ్ళ పర్యంతమయ్యేలా చేసింది. తప్పు చేసిన వారు తప్పించుకున్నా.. వాళ్ళపై ఎలాంటి చర్యలు లేకపోగా.. మళ్ళీ బతికి ఉన్నట్టు 'లైఫ్ సర్టిఫికెట్' మీ సేవా కేంద్రాలు.. బ్యాంకుల ద్వారా ట్రెజరీ కార్యాలయాలకు సమర్పించాల్సి రావడం ప్రభుత్వ లోపభూయిష్ట విధానాన్ని మరింత స్పష్టం చేస్తుందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు.



# సరస్వతి పుష్కరాల పోస్టర్ విడుదల

### ఆవిష్కరించిన మంత్రి సురేఖ

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సరస్వతి పుష్కరాల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ ఆవశక్యతని సూచిస్తూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు విడుదల చేసిన అధికారిక పోస్టర్ ను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం ఆవిష్కరించారు. నదులను పరిరక్షించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదించడం, బట్టలు ఉతకడం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజా రవాణాను ఉపయోగించడంతో వాహన కాలుష్యం, రద్దీ తగ్గుతుందని మత్రి తెలిపారు. మనం సమష్టి బాధ్యత తీసుకొని మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పుష్కరాల పవిత్రతను కాపాడుకోవడానికి చేతులు కలపాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.

# ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా

- రాష్ట్రంలోనే అత్యధిక అభివృద్ధి నిధులు తీసుకువచ్చా
- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** వచ్చే మూడేళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోనే అత్యధిక అభివృద్ధి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ గౌరవం పెంచే విధంగా పని చేస్తున్నానన్నారు. చిల్పూర్ మండల కేంద్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. చిల్పూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లిలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సీసీ రోడ్డు ప్రారంభోత్సవ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గానికి రానన్ని అభివృద్ధి నిధులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తీసుకువచ్చానని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. వచ్చే మూడు ఏళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకురావడంతో పాటు నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగా పని చేస్తానని స్పష్టం చేశారు. అందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదం, ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గార్లగడ్డ తండాలో..

చిల్పూర్ మండలం గార్లగడ్డ తండా గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల సొంతింటి కల సాకారం అవుతోందన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com